# ఘనంగా వైఎస్‌ఆర్ జయంతి వేడుకలు

నల్లగొండ: పేద ప్రజల సంక్షేమానికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన మహనీయుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి అన్నారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా వైఎస్ చిత్రపటానికి మంగళవారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో గుమ్ముల మోహన్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖయ్యూం బేగ్, జూలకంటి శ్రీనివాస్, బొజ్జ శంకర్, కత్తుల కోటి, వజ్జ రమేష్‌యాదవ్, నాగేశ్వరరావు, ఇంతియాజ్, గంగుల సైదులు, పిల్లి రమేష్‌యాదవ్, సుభాష్‌యాదవ్, కిన్నెర అంజి, పిల్లి యాదగిరి యాదవ్, పెండెం రత్నమాల పాండు, ఉప్పునూతల వెంకన్నయాదవ్, గౌసుయుద్దీన్, వడ్డేపల్లి కాశీరాం, జహంగీర్‌బాబా, మామిడి కార్తీక్, గాలి నాగరాజు, పెరిక అంజయ్య, చింతపల్లి గోపాల్, పెరిక హరిప్రసాద్, పాదం అనిల్, దాసరి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ టూటౌన్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా మంగళవారం నల్లగొండ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఉన్న వైఎస్‌ఆర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఎనలేని కృషి చేసిన మహనీయుడు వైఎస్‌ఆర్ అని కొనియాడారు. మహానేత వైఎస్‌ఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు నంద్యాల వీరబ్రహ్మానందరెడ్డి, పెరిక హరిప్రసాద్, గిరి, రాజు, సుభాష్, నాగరాజు, మారయ్య పాల్గొన్నారు.

**పెద్ద సూరారంలో..**

రామగిరి(నల్లగొండ): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు నల్లగొండ మండలంలోని పెద్ద సూరారం గ్రామంలో మంగళవారం రాత్రి ఘనంగా జరుపుకున్నారు. గ్రామ మాజీ సర్పంచ్ పెండెం అరుణ ఆధ్వర్యంలో వైఎస్‌ఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో వల్లపు కరుణాకర్‌రెడ్డి, గుండె కృష్ణయ్య, మనుకు రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

కనగల్: దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను కనగల్ మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు మందడి రామచంద్రారెడ్డి, నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, ఆర్టీఏ మెంబర్ కూసుకుంట్ల రాజారెడ్డి మాజీ సర్పంచులు నర్సింగ్ సునీత కృష్ణయ్య గౌడ్, గోలి నర్సిరెడ్డి, పోషమల్ల లింగయ్య, కటికనేని వెంకటేశ్వరరావు, ఎస్.ముత్తయ్య, గోగు యాదయ్య, కే.సుధీర్‌రెడ్డి మాజీ ఎంపీటీసీ కే నాగరాజు, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ అఫీజోద్దీన్, నర్సింగ్ మురళిగౌడ్, పగిడిపాటి సత్తయ్య, మండలి పరమేష్‌యాదవ్, వరికుప్పల రవి, ఏ వెంకటేశం, పోలె విజయ్‌కుమార్, ఎస్ చంద్రశేఖర్‌రెడ్డి, నక్క యాదగిరి, సైదులు, జి నగేష్, సతీష్, గణేశఖ, అంజమ్మ పాల్గొన్నారు.

తిప్పర్తి : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను తిప్పర్తి మండలంలోని సిలార్‌మియాగూడెం గ్రామంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్‌ఆర్ విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మిఠాయిలు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల సంక్షేమానికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు చింతకుంట్ల రవీందర్‌రెడ్డి, యర్రమాద నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ లొడంగి వెంటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలను చిట్యాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైఎస్ పేద ప్రజల సంక్షేమానికి చేసిన సేవలను వారు కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చినమల్లయ్యయాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి కృష్ణ, నాయకులు బెల్లి సత్తయ్య, శిలివేరు శేఖర్, ఇమ్మడి వెంకన్న, సాగర్ల గోవర్ధన్, రెముడాల మధు, చెర్కుపల్లి శ్రీశైలం, ఎస్‌కె.ఇబ్రహీం, జంపాల వెంకన్న, గంగాపురం గణేశ్ పాల్గొన్నారు.

**రాజశేఖరరెడ్డి సేవలు మరువలేనివి**

మునుగోడు: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజలకు చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, కాంగ్రెస్ పార్టీ మునుగోడు మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు అన్నారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా వైఎస్ చిత్రపటానికి మునుగోడులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి వైఎస్ ఎంతో కృషి చేశారని అన్నారు. వైఎస్‌ఆర్ పరిపాలనలో ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య, వైద్యంతోపాటు ఉండేందుకు పక్కా ఇల్లు అందిందన్నారు. అందుకే వైఎస్ అందరి గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయారని అన్నారు. కార్యక్రమంలో బూడిద లింగయ్యయాదవ్, పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, మిర్యాల వెంకన్న, తాటికొండ సైదులు, పాలకూరి యాదయ్య, నకరకంటి యాదయ్య, ఆరేళ్ల సైదులు, జంగిలి నాగరాజు, చెన్నారెడ్డి, మేకల మల్లయ్య, పందుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



తిప్పర్తి : సిలార్‌మియాగూడెంలో వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



మునుగోడు : కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



చిట్యాల : వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



కనగల్: వైఎస్‌ఆర్‌కు నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



నల్లగొండ: వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాల వేస్తున్న గుమ్ముల మోహన్‌రెడ్డి, నాయకులు



నల్లగొండ మండలంలోని పెద్ద సూరారంలో వైఎస్‌ఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అభిమానులు

## క్లుప్తంగా

### సార్వత్రిక సమ్మెకు ప్రజా సంఘాల మద్దతు

నల్లగొండ టౌన్: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 9న జరిగే సార్వత్రిక సమ్మెకు ప్రజా సంఘాల పోరాట కమిటీ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి తెలిపారు. మంగళవారం తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలో ప్ల కార్డులతో తిరిగి సమ్మెకు మద్దతు ప్రకటించారు. ఎండీ సలీం, దండంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, కుంభం కృష్ణారెడ్డి, దండంపల్లి సరోజ, గాదె నరసింహ, గుండాల నరేష్, ఎస్.కె మహబూబ్ అలీ, అవుట రవీందర్, పిన్నపురెడ్డి మధుసూదన్‌రెడ్డి, భూతం అరుణ, అద్దంకి నరసింహ పాల్గొన్నారు.

### శాకాంబరీ దేవి ఉత్సవాలు



కూరగాయలతో అలంకరించబడిన అమ్మవారు

నార్కట్‌పల్లి: మండల కేంద్రంలోని శివాలయంలో మంగళవారం శాకాంబరీ దేవి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల కూరగాయలతో అమ్మవారిని అర్చకులు అలంకరించారు. అమ్మవారికి ఆలయ చైర్మన్ పుల్లెంల శ్రీనివాస్‌గౌడ్-మంగమ్మ దంపతులు పట్టు చీర సమర్పించారు. ఈ వేడుకల్లో ఆలయ అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ-కళ్యాణి దంపతులు, జెరిపోతుల పద్మ, సత్తమ్మ, వడ్డెగోని నాగమణి, దూదిమెట్ల స్రవంతి, కడారి జయసుధ, శోభ, వనజ, యాద వెంకన్న-సునీత దంపతులు, మేడబోయిన మంగ, పసునూరి పద్మ పాల్గొన్నారు.

### టీబీ నివారణపై అవగాహన

చిట్యాల: టీబీ ముక్త్ భారత్ వంద రోజుల కార్యక్రమంలో భాగంగా చిట్యాల ప్రభుత్వ ఆస్పత్రి ఆధ్వర్యంలో మంగళవారం చిట్యాలలో టీబీ వ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సామూహిక ప్రసార సాధనాధికారి(టీఈఎంఓ) తిరుపతయ్య మాట్లాడుతూ టీబీ లక్షణాలు ఉన్న వారిని ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన వైద్య చికిత్స అందిస్తే వెంటనే నయం అవుతుందన్నారు. వైద్యాధికారి ఈసం వెంకటేశ్వర్లు, సీహెచ్‌ఓ నర్సింగరావు, హెల్త్ సూపర్‌వైజర్స్ జోషి కమల కుమారి, వెంకటరమణమ్మ, ఆరోగ్య కార్యకర్తలు స్వరాజ్యం, ధనలక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

### అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ ఏర్పాటు చేయాలని వినతి

చిట్యాల: మున్సిపాలిటీలోని భాగ్యనగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మించాలని కోరుతూ ఆ కాలనీ ప్రజలు మంగళవారం చిట్యాల మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనుకు వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా కాలనీలోని ఖాళీ ప్లాట్లలో సాయంత్రం సమయాల్లో కొందరు వ్యక్తులు మద్యం తాగుతూ కాలనీ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తగిన చర్యలు తీసుకోవాలని చిట్యాల ఎస్‌ఐ రవికుమార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొంతం యాదగిరిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గుత్తా సతీష్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు గంజి యాదగిరి, కోశాధికారి గంజి శ్రీనివాస్, కుకుడాల గోవర్ధన్, బొల్లోజు సాంబమూర్తి, బీంపాక లింగస్వామి, చెరుపల్లి గోవర్ధన్, అంతటి వెంకటేష్, వడ్డెపల్లి నర్సింహ, కర్నాటి లక్ష్మణ్ పాల్గొన్నారు.

### నిత్యావసర వస్తువుల పంపిణీ

రామగిరి(నల్లగొండ): నల్లగొండలోని సూర్యకిరణ్ మానసిక వికలాంగుల పాఠశాలలో మంగళవారం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు, బియ్యం, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, క్లబ్‌ల సభ్యులు, మానసిక వికలాంగుల పాఠశాల నిర్వాహకురాలు నాగలక్ష్మి పాల్గొన్నారు.

### దరఖాస్తులను పరిష్కరించాలి

నాంపల్లి: రెవెన్యూ సదస్సుల్లో రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని చండూరు ఆర్డీఓ శ్రీదేవి అన్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను మంగళవారం నాంపల్లి తహసీల్దార్ కార్యాలయంలో ఆమె పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ దేవ్‌సింగ్, డీటీ వెంకన్న, ఆర్‌ఐ విజయారెడ్డి, అజయ్, రమేష్ అమిత్, యాదయ్య పాల్గొన్నారు.

### స్పోర్ట్స్ కిట్ అందజేత

చిట్యాల: వనిపాకల గ్రామానికి చెందిన లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు కర్నాటి రామనర్సింహారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన స్మారకార్థం లయన్స్ క్లబ్ చిట్యాల శాఖ ఆధ్వర్యంలో వనిపాకల జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు మంగళవారం స్పోర్ట్స్ కిట్‌ను క్లబ్ అధ్యక్షుడు జనగాం రవీందర్‌గౌడ్ అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి రేగులగడ్డ నర్సింహాగౌడ్, కోశాధికారి కొల్లోజు శ్రీకాంత్, పొన్నం లక్ష్మయ్య గౌడ్, రమణయ్య, గంగాపురం భాస్కర్‌గౌడ్, సతీష్, కోనేటి ఎల్లయ్య, ఏర్పుల పరమేష్, రంగా వెంకటేశ్వర్లు, సైదులు గౌడ్ పాల్గొన్నారు.

### అల్పాహారం పంపిణీ

నకిరేకల్: పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో స్థానిక లయన్స్ క్లబ్, నవ్య క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ జిల్లా గవర్నర్ రేపాల మదన్‌మోహన్ జన్మదినం సందర్భంగా మంగళవారం పేషెంట్ సహాయకులకు అల్పాహారం అందించే కార్యక్రమాన్ని ఎంపీడీఓ చంద్రశేఖర్ ప్రారంభించారు. క్లబ్ అధ్యక్షుడు రేపాల సతీష్, ఎస్.రమాదేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శోభారెడ్డి, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి, లయన్స్ ట్రస్ట్ చైర్మన్ ఎస్.రాంమోహన్‌రావు, జిల్లా చైర్మన్ ఎర్ర శంభులింగారెడ్డి, క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

### ఎరువులు ఎమ్మార్పీకే విక్రయించాలని వినతి

నల్లగొండ టూటౌన్ : ఎరువులను ఎంఆర్‌పీకే విక్రయించాలని కోరుతూ బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం వ్యవసాయ శాఖ జిల్లా అధికారి పాల్వాయి శ్రవణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం బీజేపీ కిసాన్‌మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ వానాకాలం సీజన్ ప్రారంభమైనందున రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచాలని, అన్ని రకాల కాంప్లెక్సు ఎరువులు, యూరియా, ఇతర ఎరువులను ఎంఆర్‌పీ ధరలకు విక్రయించాలని కోరారు. రైతులను మోసం చేసి అధిక ధరకు అమ్మితే ఎరువుల షాపు ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు వీరెల్లి చంద్రశేఖర్, పిల్లిరామరాజుయాదవ్, దాసోజు యాదగిరి, ప్రసాద్, మిర్యాల వెంకటేష్, జగ్జీవన్‌రామ్, కోటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

### బయో మైనింగ్‌తో నీలగిరి మున్సిపాలిటీ ఒప్పందం

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ మున్సిపాలిటీకి చెందిన శేషమ్మగూడెంలోని డంపింగ్ యార్డులో పేరుకుపోయిన చెత్తకుప్పలను శుభ్రం చేయడానికి బయో మైనింగ్ సంస్థతో మున్సిపల్ అధికారులు ఒప్పందం చేసుకున్నారు. మంగళవారం శేషమ్మగూడెంలోని డంపింగ్‌యార్డులో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ బయో మైనింగ్ ఏజెన్సీ నిర్వాహకులతో కలిసి స్థలాన్ని పరిశీలించి మాట్లాడారు. డంపింగ్ యార్డులో పేరుకుపోయిన చెత్త కుప్పలను త్వరగా రీ సైక్లింగ్ చేయడానికి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. బయో మైనింగ్ చేయడానికి టెండర్లు పిలిచి ఒప్పందం పూర్తి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ రవీందర్‌రెడ్డి, శానిటరి ఇన్‌స్పెక్టర్లు నంద్యాల ప్రదీప్‌రెడ్డి, గడ్డం శ్రీనివాస్, డీఈ కార్తీక్, ఏఈ అసీంబాబా, ఏజెన్సీ ప్రతినిధులు నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

## రుణాలను సద్వినియోగం చేసుకోవాలి



నకిరేకల్ : మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి పూరి నర్సయ్య

నకిరేకల్ : మహిళా సంఘాలకు ప్రభుత్వ అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని మండల సమాఖ్య ప్రత్యేక అధికారి పూరి నర్సయ్య కోరారు. ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా నకిరేకల్‌లోని మహిళా సమాఖ్య కార్యాలయంలో మంగళవారం స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా అందిస్తున్న రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం నరహరి, సీసీలు కొండ మట్టయ్య, పద్మ, యశోద, స్వరూప, మండల సమాఖ్య అధ్యక్షురాలు మునుగోటి సరిత, ప్రతినిధులు కట్ల రేణుకు పాల్గొన్నారు.

**మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి**

కట్టంగూర్ : రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఏపీఎం కస్పరాజు సైదులు అన్నారు. ఇందిరా మహిళా శక్తి సంబరాలను మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ 15 నుంచి 18 సంవత్సరాల లోపు ఉన్న బాలికలకు కిశోర బాలికల సంఘాలు ఏర్పాటు చేయాలన్నారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు ఐతగోని ఝాన్సీ, సీసీలు కారింగు శంకర్, జిల్లా వెంకన్న, మండల సమాఖ్య కార్యదర్శి తండు రేణుక, కోశాధికారి రేణుక ఉన్నారు.

మునుగోడు: మహిళలు రుణాలను సద్విని యోగం చేసుకోవాలని మండల సమాఖ్య అధ్యక్షురాలు పంతంగి రాధ అన్నారు. ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా మంగళవారం మునుగోడు మండల సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో ఏపీఎం మైసేశ్వరరావు, మంజుల, సీసీలు శ్రీనివాస్, అంజయ్య, శంకరయ్య పాల్గొన్నారు.

## ఓటరు జాబితాలో తప్పులు ఉండొద్దు

కట్టంగూర్ : తప్పులు లేని ఓటర్ల జాబితా తయారు చేయాలని బీఎల్‌ఓలకు నకిరేకల్ నియోజకవర్గ ఈఆర్‌ఓ వెంకటేశ్వర్లు సూచించారు. మంగళవారం కట్టంగూర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బూత్‌స్థాయి అధికారులకు, సూపర్‌వైజర్‌లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చనిపోయిన ఓటర్లను ఓటరు జాబితాలో గుర్తించడం, ఓటర్ల జాబితాను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయడంలో బీఎల్‌ఓలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఏఈఆర్‌ఓ వెంకటేశ్వరరావు, డీటీ ఆల్‌బర్ట్ ఫ్రాంక్లిన్, ఆర్‌ఐ కుమార్‌రెడ్డి, మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.


తిప్పర్తి : పద్దెనిమిది సంవత్సరాలు నిండిన యువతి, యువకులకు ఓటు హక్కు కల్పించాలని తిప్పర్తి తహసీల్దార్ పరుశురాం బీఎల్‌ఓలకు సూచించారు. మంగళవారం తిప్పర్తి మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బీఎల్‌ఓలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు లింగయ్య, మల్లికార్జున్, ఆర్‌ఐ ద్రోణార్జున, బీఎల్‌ఓలు జానమ్మ, కోటిరెడ్డి పాల్గొన్నారు.



కనగల్: మాట్లాడుతున్న తహసీల్దార్ పద్మ

కనగల్: ఓటరు జాబితా సవరణపై కనగల్ మోడల్ స్కూల్‌లో మంగళవారం బీఎల్‌ఓలకు తహసీల్దార్ పద్మ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బీఎల్‌ఓలకు ఆన్‌లైన్ పరీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వై.విఘ్నేశ్వర్‌రెడ్డి, ఆర్‌ఐ డి సునీత, ఏఆర్‌ఐ యాదగిరి, జూనియర్ అసిస్టెంట్ లతీఫ్ పాల్గొన్నారు.

### గోరింటాకు వేడుక



వేడుకల్లో పాల్గొన్న మహిళా ఉపాధ్యాయులు

నకిరేకల్: పట్టణంలోని పీఆర్టీయూ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం గోరింటాకు వేడుకలను మహిళా ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో పీఆర్టీయూ గౌరవ అధ్యక్షురాలు కడారి అనిత, ప్రతినిధులు ఎం.పద్మ, మేరీ, ముసుకు కవిత, సబిత, లక్ష్మి, సరోజిని, పుష్పలత, రమా, కృష్ణవేణి, యాదప్రియ, వనిత శోభ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నకిరేకల్ పట్టణంలోని మూసీ రోడ్డులో గల పద్మశాలి కాలనీలో ఆషాఢ మాసం గోరింటాకు వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించుకున్నారు.

## విధుల్లో అలసత్వం వహించొద్దు

● స్పెషల్ కలెక్టర్ సీతారామారావు



దివ్యాంగులతో మాట్లాడుతున్న స్పెషల్ కలెక్టర్ సీతారామారావు

శాలిగౌరారం : ప్రభుత్వ ఉద్యోగులు విధుల్లో అలసత్వంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని స్పెషల్ కలెక్టర్(ఏఎమ్మార్పీ) సీతారామారావు అన్నారు. శాలిగౌరారం ఎమ్మార్సీలో కొనసాగుతున్న భవిత కేంద్రాన్ని స్థానిక కేజీబీవీని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనఖీ చేశారు. ఈ సందర్భంగా భవిత కేంద్రంలో దివ్యాంగులతో మాట్లాడారు. అనంతరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆయనవెంట తహసీల్దార్ జమీరుద్దీన్, ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, ఎంఈఓ సైదులు తదితరులు ఉన్నారు.

### దాతకు సన్మానం

మునుగోడు: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలకు 20 కుర్చీలు బహూకరించిన శ్రీ మల్లికార్జున పార్‌బాయిల్డ్ మిల్లు యజమాని నారాయణను మంగళవారం ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సుంకరి భిక్షంగౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కంది పంట సాగు విస్తీర్ణం పెంచాలి

● నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : కంది, పప్పు దినుసుల సాగుకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఆహార భద్రత పోషణ నిర్వహణ పథకం ద్వారా నియోజకవర్గంలోని ఆరు మండలాల రైతులకు 110 కంది రకం విత్తన కిట్లను మంగళవారం నకిరేకల్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ఆవరణలో ఆయన పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ మారుతున్న జీవన శైలిలో పప్పు దినుసుల వినియోగం పెరిగిందన్నారు. వ్యవసాయ శాఖ ఇన్‌చార్జ్ ఏడీఏ జానిమియా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మార్కెట్, మున్సిపల్ చైర్ పర్సన్లు, గుత్తా మంజుల మాధవరెడ్డి, చౌగోని రజితాశ్రీనివాస్‌గౌడ్, ఆయా మండలాల పీఏసీఎస్ చైర్మన్లు నాగులంచ వెంకటేశ్వరరావు, ఏనుగు రఘుమారెడ్డి, మండల వ్యవసాయ అధికారులు గౌతం, గిరి ప్రసాద్, పురుషోత్తం, ఏఈఓలు పాల్గొన్నారు.



నకిరేకల్ : కంది విత్తనాల కిట్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

## ప్రతి కార్యకర్తకు యువజన కాంగ్రెస్ మూలస్తంభం



మాట్లాడుతున్న గుమ్ముల మోహన్‌రెడ్డి

నల్లగొండ: కాంగ్రెస్ పార్టీలో ఎదగడానికి ప్రతి కార్యకర్తకు యువజన కాంగ్రెస్ మూల స్తంభం లాంటిదని కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన యువజన కాంగ్రెస్ సమావేశంలో ఆయన మాట్లాడారు. యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ఏ కార్యక్రమం చేపట్టినా ఐవైసీ ద్వారా అప్‌లోడ్ చేయాలని సూచించారు. అప్పుడే చేసిన పనికి గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ సమావేశంలో మామిడి కార్తీక్, యువజన కాంగ్రెస్ ఇన్‌చార్జ్ పొన్నం తరుణ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరిప్రసాద్, శ్రీకాంత్, జహంగీర్‌బాబా, గాలి నాగరాజు, కేవీఆర్ సతీష్, పవన్, నాగరాజు, కొప్పు నవీన్ పాల్గొన్నారు.

## ఏఎమ్మార్పీ ఆయకట్టులో సాగుకు సన్నద్ధం

గుర్రంపోడు : సాగర్ జలాశయానికి చేరుతున్న నీటితో ఏఎమ్మార్పీ ఆయకట్టు రైతుల్లో సాగుపై ఆశలు చిగురిస్తున్నాయి. గత ఏడాదిలాగానే ఆగస్టులోనే నీటి విడుదల జరుగుతుందని రైతులు వరినారు మడులు ముందస్తుగా సిద్ధం చేస్తున్నారు. సాగర్ జలాశయంలో సరిపడా నీరు చేరని సందర్భాల్లో ఏఎమ్మార్పీ ఆయకట్టులో నీటి విడుదల ఆలస్యమవుతూ ఉంటుంది. సాగర్ ఆయకట్టుకు నీటి విడుదల చేసినా ఏఎమ్మార్పీ ఆయకట్టుకు మాత్రం నీటి విడుదలలో తీవ్ర జాప్యం జరిగిన సందర్భాలు ఉన్నాయి. దీంతో ఆయకట్టులో నార్లు ముదిరి రైతులు నష్టపోయేవారు. ప్రస్తుతం సాగర్‌కు చేరుతున్న నీటితో ఈసారి ఏఎమ్మార్పీ ఆయకట్టులో పూర్తిస్థాయిలో వరి సాగు కానుందని రైతులు కొండంత ఆశతో ఉన్నారు.

**డివిజన్ పరిధిలో 90వేల ఎకరాల ఆయకట్టు..**

గుర్రంపోడు డివిజన్ గల గుర్రంపోడు, కనగల్, తిప్పర్తి మండలాల పరిధిలో 90వేల ఎకరాల ఏఎమ్మార్పీ ఆయకట్టు ఉంది. ఏఎమ్మార్పీ నాలుగు డివిజన్‌లలో గుర్రంపోడు డివిజన్ ఆయకట్టు పెద్దది. కాగా గుర్రంపోడు మండలంలో 32వేల ఎకరాల ఆయకట్టు ఉంది. మండల పరిధిలో ఏఎమ్మార్పీ ప్రధాన కాల్వ 14కిలోమీటర్ల పొడవు ఉంటుంది. డి-16 నుంచి డి-32 వరకు డిస్ట్రిబ్యూటరీలు అన్ని డివిజన్ పరిధిలోకి వస్తాయి.

**వరిసాగుకే రైతుల మొగ్గు..**

వరికి ప్రభుత్వం కల్పిస్తున్న బోనస్, కొనుగోలు కేంద్రాలతో అన్ని పంటల కన్నా వరిసాగు లాభదాయకంగా ఉందని రైతులు అంటున్నారు. గతంలో వరికి ప్రత్యామ్నాయ పంటగా ఇతర పంటల సాగుకు మొగ్గు చూపే రైతులు పండ్లతోటలు సాగు చేసేవారు. అయితే తోటలను తొలగించి వరిసాగు చేస్తున్నారు. దీంతో పత్తి పంట విస్తీర్ణం ఏటేటా తగ్గుతోంది. మండలంలో గతంలో అత్యధికంగా 50వేల ఎకరాలు సాగు చేయగా గత ఏడాది 40వేల ఎకరాలకు తగ్గింది. ఈ సారి మరింతగా పత్తి సాగు తగ్గనుంది. ఏఎమ్మార్పీ నీటితో పత్తి చేలు జాలు పడుతుండడంతో చాలా మంది పత్తి వేసిన భూముల్లో కొత్తగా వరిసాగుకు సిద్ధమవుతున్నారు.



గుర్రంపోడులో సిద్ధంగా ఉన్న నారుమడి

**ఈసారైనా చివరకు నీరు అందేనా..**

గతంతో పోలిస్తే ఏఎమ్మార్పీ ఆయకట్టులో మేజర్ కాల్వల వెంట కంపచెట్లను గత యాసంగి సీజన్‌లో తొలగించడంతో కాల్వలు శుభ్రంగా కనిపిస్తున్నాయి. గుర్రంపోడు మండల పరిధిలో 110 కిలోమీటర్ల పొడవునా గల మేజర్ కాల్వల వెంట కంపచెట్ల తొలగింపు జరిగినా మరో వంద కిలోమీటర్ల పొడవునా మైనర్ కాల్వల మరమ్మతులు చేపట్టాల్సి ఉంది. కొప్పోలు, చేపూరు, మొసంగి పరిధిలో నల్ల మట్టి నేలల్లో కాల్వలు కోతకు గురై ఆనవాళ్లు లేకుండా ఉన్నాయి. వాటిని మరమ్మతులు చేయాలని రైతులు కోరుతున్నారు.